


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com





నిజామాబాద్
కామారెడ్డి
బుధవారం 21 మే 2025 4 పేజీలు


## భూ భారతి అర్జీలపై పక్కాగా

# క్షేత్రస్థాయి విచారణ

## - కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూ భారతి చట్టం కింద దాఖలైన దరఖాస్తులను నిశితంగా పరిశీలన జరుపుతూ, పక్కాగా క్షేత్రస్థాయి విచారణ చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు రెవెన్యూ బృందాలకు సూచించారు. పైలెట్ ప్రాజెక్టు కింద మెండోరా మండలంలోని అన్ని గ్రామాలలో భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించి రైతులు, ప్రజల నుండి భూ సంబంధిత అంశాలపై అర్జీలు స్వీకరించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో వచ్చిన అర్జీలపై రెవెన్యూ అధికారులు, సిబ్బందితో కూడిన బృందాలు క్షేత్రస్థాయిలో నిర్వహిస్తున్న విచారణ ప్రక్రియ తీరును కలెక్టర్ మంగళవారం స్వయంగా పరిశీలించారు. మెండోరా మండలంలోని బుస్సాపూర్, దూదిగాంలను సందర్శించి, ఫీల్డ్ ఎంక్వయిరీ జరుపుతున్న విధానాన్ని నిశిత పరిశీలన జరిపారు. క్షేత్రస్థాయి పరిశీలన చేస్తున్న క్రమంలో దరఖాస్తుదారులు స్థానికంగా ఉన్నారా, లేదా అన్నది (మిగతా 2లో)





## పేదోడి సొంతింటి కల

# కాంగ్రెస్‌తోనే సాధ్యం..

## - బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**సూర్య- నవీపేట్**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రతి హామీని నెరవేరుస్తుందని, ఎన్నో ఏండ్ల పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సహకారం అవుతుందని మాజీ మంత్రి బోధన్ శాసనసభ్యులు సుదర్శన్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంతో పాటు నారాయణ పూర్, జన్నేపల్లి, సిరన్ పల్లి, నాగేపూర్, మద్దేపల్లి గ్రామాలలో మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి, ఎన్నో ఏండ్ల పేదోడి సొంతింటి కల నెరవేరుస్తుందని. 400 ఫీట్లు, ఐదు లక్షల వ్యయంతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, మొదటి విడతలో రానివారు ఆందోళన చెందొద్దని రెండో విడతల మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఇల్లు లేని అర్హులైన ప్రతి నిరుపేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామ న్నారు. ప్రజలు ఎవరు ఆందోళన చెందకూడదని ఆయన సూచించారు. ఈ పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి దశరవారీగా ఎస్సీ, ఎస్టీల ఇంటి నిర్మాణానికి 6 లక్షల రూపాయలు, బీసీ, ఇతర సామాజిక వర్గాలకు (మిగతా 2లో)

## ప్రభుత్వ పథకాల కోసం

# దళారులను నమ్మవద్దు

## - ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి

సూర్య- బిక్కనూర్ 2లో..



## విద్యాప్రమాణాలు మెరుగు పరుచడంలో

# ప్రధానోపాధ్యాయులదే కీలక పాత్ర

## - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

ప్రభుత్వ పాఠశాల లలో విద్యా ప్రమాణాలు మెరుగుపరచడం లో ప్రధానోపాధ్యా యులు కీలక పాత్ర వహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కామారెడ్డి జిల్లా కేంద్రంలోని దేవునిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐదు రోజులపాటు నిర్వహించనున్న జిలాస్థాయి ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల కెపాసిటీ బిల్డింగ్ ట్రైనింగ్ శిక్షణ కార్యక్రమానికి ఆయన హాజరై (మిగతా 2లో)





# నేరం చేసిన వారు జైలు జీవితం అనుభవించవలసిందే

## - ఎస్పీ రాజేష్ చంద్ర

## - హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**

నేరం చేస్తే జైలు శిక్ష అనుభవించాల్సిందేనని, హత్య కేసులో నిందితునికి జీవిత ఖైదు, రూ.2వేల జరిమానా విధించినట్లు కామారెడ్డి జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం.. 2022 మే 10న ఎల్లారెడ్డి పట్టణంలో జరిగిన హత్య కేసులో నిందితుడైన (మిగతా 2లో)



# నేరం చేసిన వారు జైలు జీవితం అనుభవించవలసిందే

(మొదటి పేజి తరువాయి)

పసిముద్దీన్ అలియాస్ (టిల్లు) కు జీవిత ఖైదు తో పాటు 2000 రూపాయల జరిమానా విధిస్తూ జిల్లా సేషన్స్ న్యాయమూర్తి వి ఆర్ ఆర్ వరప్రసాద్ తీర్పును వెలువరించారు ఈ కేసులో మృతురాలు వసిమా బేగం, తన ఇంటి ముందు అరుగుపై కూర్చుని ఉన్న సమయంలో నిందితుడు టిల్లు వసీమా బేగం తలపై ఇనుపరాడ్తో బలంగా పలు మార్లు కొట్టి హత్య చేసినట్లు పక్క ఆధారాలతో రుజువైంది మృతురాలి భర్త షేక్ కలీముల్లా, తండ్రి హైదర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎల్లారెడ్డి పోలీస్ స్టేషనులో10/7/2022 న కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. పోలీసుల పూర్తిస్థాయి లో పరిశోధన జరిపిన అనంతరం నిందితుడిని అరెస్టు చేసి కోర్టులో ఉపయోగపత్రం దాఖలు చేసినట్లు తెలిపారు ఈ కేసు విచారణలో ప్రతిష్టమైన సాక్షాదారాలను సమర్పించడంజరిగిందనీ తెలిపారు అందులో భాగంగా నిందితుడు వసిముద్దీన్ అలియాస్ టిల్లు ఫిర్యాది ఇంటి గోడకు ఆనుకొని రేకుల షెడ్ నిర్మించాడు. ఈ విషయంపై ఫిర్యాది భార్య వాసీమా బేగం (మృతురాలు) పలు మార్లు నిందితుడుని షెడ్ను కొంత పక్కకు వేసుకోవాలని కోరగా, నిందితుడు చాలా సార్లు ఆమెతో గొడవపడి, సమస్యను పెద్ద మనుషుల సమక్ష ంలో చెప్పినా నిన్ను చంపేస్తా" అంటూ బెదిరించేవాడు. దాంతో ఫిర్యాది2022 మే 10వ మున్సిపల్ అధికారులు వచ్చి రేకుల షెడ్డు ను తొలగించారు ఇది మనసులో పెట్టుకొని హత్య చేసినట్లు కేసు రుజువు కావడం జరిగిందని జిల్లా న్యాయమూర్తి సిహెచ్ విఆర్ఆర్ వరప్రసాద్ నిందితుడి వాదనలను, పోలీసు తరపున వాధనలను విన్నారు అనంతరం నిందితుడు హత్య చేసినట్లు రుజువు కావడంతో హంతకుడికి జీవిత ఖైదు తో పాటు రెండు వేల రూపాయల జరిమానా విధించారు, పోలీసు తరపున వాదనలు వినిపించిన( పి పి) పబ్లిక్ ప్యాసి క్యూటర్ రాజగోపాల్ గౌడ్ ఈ కేసును విచారణ చేసిన అప్పటి ఎల్లారెడ్డి సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సై గణేష్, ప్రస్తుత సర్కిల్ ఇన్స్పెక్టర్ రవీందర్ నాయక్, ఎస్సై బొజ్జా మహేష్, కోర్టు లైజనింగ్ ఆఫీసర్, ఏ ఎస్ఐ రామేశ్వర్ రెడ్డి, సిడిఓ సాయిలు ను, కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేశ్ చంద్ర వీరిని అభినందించారు.

## భూ భారతి అర్జీలపై పక్కాగా క్షేత్రస్థాయి విచారణ

(మొదటి పేజి తరువాయి)

గమనించారు. అర్జీదారులతో భేటీ అయ్యి వారు ఏ అంశాలపై దరఖాస్తులు చేసుకున్నారు అనే వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. రెవెన్యూ బృందాలు క్షేత్ర విచారణ సందర్భంగా పరిశీలిస్తున్న అంశాల గురించి వారిని అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలిస్తూ, భూ భారతి చట్టంలోని నిబంధనలకు అనుగుణంగా ఫీల్డ్ వెరిఫికేషన్ చేయాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మెండోరా మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొనసాగుతున్న డెస్క్ వర్క్ ప్రక్రియను కలెక్టర్ తనిఖీ చేశారు. డెస్క్ వర్క్ ద్వారా రెవెన్యూ రికార్డులతో దరఖాస్తులోని వివరాలను సమగ్రంగా పరిశీలన చేసుకోవాలని, అనంతరం క్షేత్రస్థాయికి వెళ్లి నిబంధనలకు అనుగుణంగా విచారణ జరపాలన్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టినందున ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా డెస్క్ వర్క్, ఫీల్డ్ వెరిఫికేషన్ లను నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, తహసీల్దార్లు శ్రీకాంత్, మల్లయ్య, కిరణ్మయి, సంతోష్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

## పేదోడి సొంతింటి కల కాంగ్రెస్ తోనే సాధ్యం..

(మొదటి పేజి తరువాయి)

5 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలిపారు. ఆర్థికంగా వెనుకబడి మహిళా సంఘాల్లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఇల్లు నిర్మాణానికి 50 వేల నుంచి ఒక లక్ష రూపాయల వరకు అప్పు తీసుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులు త్వరితగతిన నిర్మించుకునే లా చూడాలని లబ్ధిదారులకు విన్నపము

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సన్వాన్**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు త్వరగా నిర్మించుకునేలా లబ్ధిదారులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. మంగళవారం కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని వార్డ్ నెంబర్ 19 సాయిలన్ బాబా కాలనీ లో జరీనా బేగం నకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి మార్కవట్ ఇవ్వడం జరిగిందని, ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నుండి దశలవారీగా నిర్ధిష్ట సమయంలో చెల్లింపులు చేయడం జరుగు తుందని తెలిపారు. త్వరగా ఇంటి నిర్మాణం చేసుకోవాలని లబ్ధిదారులకు కలెక్టర్ తెలిపారు అదేవిధంగా పట్టణంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను లబ్ధిదారులు త్వరగా నిర్మించుకునే విధంగా అధికారులు ప్రోత్సహించాలని తెలిపారు. అనంతరం ఇండ్ల నిర్మాణం పత్రాన్ని కలెక్టర్ లబ్ధిదారురాలికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్, ఏ ఈ,లు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**సూర్య రాజంపేట**



రాజంపేట మండల రైతు వేదికలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను 6 మంది లబ్దిదారులకు ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. వైద్య సేవల అవసరాల్లో ఆర్థికంగా వెనుకబడి ఉన్నవారికి ఈ నిధి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడి బాధను ప్రభుత్వం అర్థం చేసుకుని వెంటనే స్పందిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు వృత్తి నైపుణ్య అభివృద్ధి పై శిక్షణ

**సూర్య రెంజల్**

మండలంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులకు వృత్తి నైపుణ్య అభివృద్ధిపై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మండల విద్యాశాఖ అధికారి ఆంజనేయులు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో శిక్షణ శిబిరాన్ని ప్రారంభించి, సందర్భంగా మాట్లాడుతూ... శిక్షణలో భాగంగా డిఆర్పిలు చెబుతున్న విషయాలు ఉపాధ్యాయులు శ్రద్ధతో విని నేర్చుకుని, రోజువారి తరగతి విద్యా బోధనలో అమలు చేస్తూ, విద్యార్థుల అభివృద్ధికి భాగ్యసాములు కావాలని కోరారు. శిక్షణ కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని, ఉపాధ్యాయులు నూతన విషయాలను నేర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రెంజల్ మండల పార్టీ మండల అధ్యక్షుడు సోమలింగం గౌడ్, ప్రధాన కార్యదర్శి కిషోర్, డి ఆర్పి లు శ్రీనివాస్ రెడ్డి, గంగాధర్, నరేందర్, శేఖర్, మయూరి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## తల్లి బీడీ కార్మికురాలు, తండ్రి షుగర్ ఫ్యాక్టరీ కార్మికుడు

**- రెండు ఉద్యోగాలు సాధించిన నిరుపేద యువకుడుఅభినందిస్తున్న స్థానికులు**

**- గ్రంథాలయంలో చదివి ఉద్యోగాలను సాధించిన వైనం**

**సూర్య కామారెడ్డిజిల్లా ప్రతినిధి**



ప్రభుత్వ ఉద్యోగం సాధించాలంటే ఈ రోజుల్లో మామూలు విషయం కాదు. ఎంతో కష్టపడి పోటీ పరీక్షలు రాస్తే ఉద్యోగం సాధించడం ఈరోజుల్లో ఎంతో కష్టంగా మారిన తరుణంలో ఓ నిరుపేద కుటుంబానికి చెందిన ఓ యువకుడు రెక్కాడితే కానీ డొక్కాడని ఆ కుటుంబ పరిస్థితుల నుంచి బయటపడి జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో పోటీ పరీక్షలు కోసం పుస్తకాలు చదివి ఎలాంటి కోచింగ్ కు వెళ్లకుండా రెండు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించిన యువకుడు కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీరాంనగర్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. అసలే నిరుపేద కుటుంబానికి చెందిన ఓ యువకుడు ఎలాంటి కోచింగ్ వెళ్లకుండా తల్లి గీత బీడీలు చూడుతూ తండ్రి లక్ష్మణ్ షుగర్ ఫ్యాక్టరీలో కార్మికంగా పనిచేస్తు చదివించిన తమ కొడుకు ఒకేసారి రెండు ప్రభుత్వ ఉద్యోగాలను సాధించాడు. అనుమాల రవిచంద్ర ప్రైవేట్ టీచర్ గా పని చేస్తూ ప్రైవేట్ క్లాసెస్ చెప్తూ కామారెడ్డి లైబ్రరీలో చదివి గురుకుల టిజిటి పిజిటి రాష్ట్ర ర్యాంకులను సాధించి ఉద్యోగాలు సాధించాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట ప్రభుత్వ కళాశాలలో హిందీ లెక్చరర్ గా ఎంపిక అయ్యాడు. ఈ సందర్భంగా అనుమాల రవిచంద్ర మాట్లాడుతూ తన విజయం వెనుక కుటుంబ సభ్యుల కృషి ఎంతగానో ఉందని కష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాలను సులువుగా సాధించవచ్చు అని తెలిపారు. నేటి యువతకు ఆదర్శంగా నిలిచారు. కాలనీవాసులే కాకుండా తల్లిదండ్రులు, బంధువులు, స్నేహితులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు.

## వరి కొయ్యలకు నిప్పు.. భూసారానికి ముప్పు....!

**- రైతులకు అవగాహన కల్పించలేకపోతున్న వ్యవసాయ అధికారులు..!**

**సూర్య ఎల్లారెడ్డి**



పశువుల మేతకు ఉపయోగపడే వరి గడ్డిని గతంలో అన్నదాతలు ప్రాణప్రదంగా భావించేవారు. పోచ.. పోచ జమచేసి కుప్పేసి ఏడాదంతా పశువులకు మేతగా వాడేవారు.ఆధునిక వ్యవసాయం,పశువుల సంఖ్య తగ్గడంతో ప్రస్తుతం గడ్డిని మడిలోనే తగుల బెడుతున్నారు.పంట పొలాల్లో కొయ్యలను కాల్చేస్తే వాయు కాలుష్యమే కాకుండా సూక్ష్మ జీవులు,పోషకాలు కూడా నశిస్తున్నాయి.వ్యవసాయ అధికారులు వరి కొయ్యలను కాల్చవద్దు అని అవగాహన కల్పించలేకపోతున్నట్లు కొంతమంది మోతుబరి రైతులు అంటున్నారు సన్న కారు , చిన్న కారు రైతులు మాత్రం వరి కొయ్యలను కాల్చేస్తున్నారు.వరి కొయ్యలు ఉంటే అలాగే వాటిని బురదలో దున్నితే అవి మురిగి పొలాలకు ఎరువుగా ఉపయోగపడతాయి.కానీ వాటిని కాల్చేస్తె వాయు కాలుష్యంతో పాటు రైతులకు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయి. వరి కొయ్యలు కాల్చడంతో నేలలోని నత్రజని, ఫాస్పరస్, పొటాషియం వంటి పోషకాలు నశించిపోతాయి.చిన్నపాటి చర్యలతో వరి కొయ్యలే సిరులు కురిపిస్తాయని శాస్త్రవేత్తలు పేర్కొంటున్నారు.దీనిపై కింది స్థాయిలో గ్రామాల్లో దప్పు చాటింపులు వేసి రైతులను ఏకం చేసి వ్యవసాయ సిబ్బందితో రైతులకు అవగాహన కల్పించేలా ఏర్పాటు చేయాలి అని కొంతమంది రైతులు పేర్కొంటున్నారు .

## విద్యాప్రమాణాలు మెరుగు పరుచుడంలో ప్రధానోపాధ్యాయులదే కీలక పాత్ర

(మొదటి పేజి తరువాయి)

మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ప్రధానోపాధ్యాయులు ఎప్పటికప్పుడు నాయకత్వ లక్షణాలు పెంపొందించుకుంటూ నూతన బోధనా పద్ధతులను మెరుగుపరుచుకుంటూ ఉపాధ్యాయులను దిశ నిర్దేశం చేయాలని సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ తో కూడిన విద్యాబోధన విద్యార్థులకు అందజేయాలని ఆయన సూచించారు. ఇప్పటికే మొదటి దశ శిక్షణ పూర్తయిందని, రెండవ దశలో 800 మందికి మారుతున్న కాలానికి అనుగుణంగా శిక్షణ అందించడం జరుగుతున్నదని తెలిపారు. ప్రతి ప్రధానోపాధ్యాయులు సకాలంలో తల్లిదండులతో టీచర్స్ సమావేశాలు నిర్వహించాలని అన్నారు. ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నాటికే పాఠ్య పుస్తకాలు, యూనిఫారం సిద్ధంగా ఉంచుకోవాలి అని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీ రాజు, అకాడమిక్ మానిటరింగ్ అధికారి వేణుగోపాల్ ట్రైనింగ్ సెంటర్ ఇంచార్జి గంగా కిషన్, ఏ సీ జీ ఈ బలరాం, పరీక్షల కార్యదర్శి లింగం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాల కోసం దళారులను నమ్మవద్దు

**సూర్య- బిక్కనూర్**



ప్రభుత్వ పథకాల కోసం అర్హులైన లబ్ధిదారులు దళారులను నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణ రెడ్డి చెప్పారు. మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదికలో 25 మంది లబ్ధిదారులకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల కోసం దళారులను నమ్మకుండా స్వయంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శివప్రసాద్, ఎంపీడీవో రాజ్ కిరణ్ రెడ్డి, మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఉప్పరి రమేష్, నాయకులు చిన్నోళ్ల శంకర్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మగ్దూంపూర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

**సూర్య నిజాంసాగర్**



మహమ్మద్ నగర్ మండలంలోని మగ్దుంపూర్ గ్రామంలో గ్రామ కాంగ్రెస్ కమిటీని గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమక్షంలో మంగళవారం ఎన్నుకున్నారు. గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడుగా అజయ్ ఉపాధ్యక్షుడిగా షేక్ మోహిన్ లను ఎన్నుకున్నారు. జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు ఆదేశాల మేరకు గ్రామ కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సవాయిసింగ్, మాజీ ఎంపిటిసి నాగభూషణం గౌడ్, లోక్య నాయక్, ఆకాష్, కాలిక్, అతిక్, కిష్టయ్య లతోపాటు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కృషితో అభివృద్ధి దిశగా నిజాంసాగర్ మండలం

## - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్
## - 2 కోట్లతో మురికి కాలువలు, సీసీ రోడ్ల కోసం ప్రతిపాదనలు



**సూర్య నిజాంసాగర్**

జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు కృషితో నిజాంసాగర్ మండలం అభివృద్ధి దిశగా దూసుకెళ్తోందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ జుక్కల్ నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు అహర్నిశలు కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే గ్రామాల్లో అవసరం ఉన్నచోట సిసి రోడ్లు వేయడం జరిగిందని ఇంకా పలు గ్రామాల్లో సిసి రోడ్ల నిర్మాణ పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. అర్హత ఉండి ఇల్లు లేని పేదవారికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇంటి నిర్మాణ పనులను త్వరగా ప్రారంభించి వేగవంతంగా ఇండ్ల నిర్మాణం పూర్తి చేయాలన్నారు. బుధవారం మండలంలోని మల్లూరు, మల్లూరు తాండ వెల్గనూర్ నర్సింగ్ రావుపల్లి బంజపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన పనులు చేయనున్నట్లు ఆయన తెలిపారు. నిజాంసాగర్ మండలంలోని గ్రామాల్లో నూతనంగా సిసి రోడ్ల నిర్మాణం కోసం కోటి రూపాయలతో ప్రతిపాదనలు పంపించడం జరిగిందని, మురికి కాలువల కోసం కోటి రూపాయలతో ప్రతిపాదనలు పంపించడం జరిగిందన్నారు. మండలంలోని గ్రామాల్లో 14 అంగన్వాడీ భవనాల కోసం ప్రతిపాదనలు పంపడం జరిగిందని నిధుల మంజూరు కోసం ఎమ్మెల్యే కృషి చేస్తున్నారని, నిధులు మంజూరు కాగానే గ్రామాల్లో పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు.

---

### ఈ విద్యా సంవత్సరం నుండి

# పీజీలో నూతన కోర్సు ఎమ్మెస్సీ మ్యాథమెటిక్స్ ప్రవేశం

## - డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయ్ కుమార్ - ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (స్వయం ప్రతిపత్తి)



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

కామారెడ్డిలో ఈ విద్యా సంవత్సరం 2025-26 నుండి పీజీ విభాగంలో ఎమ్మెస్సీ మ్యాథమెటిక్స్ కోర్సును ప్రవేశపెడుతున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కే.విజయ్ కుమార్ తెలిపారు. ఇదివరకే 11 విభాగాల్లో తెలుగు, ఆంగ్లము, రాజనీతి శాస్త్రం, అర్థశాస్త్రం, ఎం.కామ్, సోషల్ వర్క్, బోటనీ, ఫిజిక్స్, కెమిస్ట్రీ, ఫారెస్ట్రీ, ఫిసిరీస్) పీజీ కోర్సులు నిర్వహిస్తుండగా ఈ విద్యా సంవత్సరం నుండి నూతనంగా పీజీలో ఎమ్మెస్సీ గణితం కలుపుకొని 12 కోర్సులు అందుబాటులోకి రానున్నట్లు గణితంలో 60 సీట్లు అందుబాటులో ఉన్నాయని. అత్యాధునిక సౌకర్యాలతో యూజీ, పీజీ కోర్సులను నిర్వహిస్తూ బోధనలో సాంకేతికత, డిజిటల్ క్లాసులు కలిగి 60 వసంతాలకు పైగా విద్యాసేవను అందిస్తున్న విశిష్ట కళాశాల ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలని,ప్రస్తుతం డిగ్రీలో దోస్త్ ద్వారా ప్రవేశాలు కల్పిస్తు న్నట్లు విద్యార్థులు, తల్లిదండ్రులు సదా అవకా శాన్ని వినియోగించుకొని కళాశాలలో ప్రవేశం పొంది ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకోవా లని కామారెడ్డి పట్టణ,పరిసర ప్రాంత ప్రజలను కోరారు. డిగ్రీ ప్రవేశాలు సంబంధించి కళాశాలకు నేరుగా గాని లేక 9441621456, 9182304067 చరవాణి నెంబర్లకు గాని సంప్రదించవచ్చని తెలిపారు.

---

### ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు ప్రమాదాల నుండి ఎలా బయటపడాలో తెలిసి ఉండాలి

**- మండలాధికారి వీణ**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



వర్షాకాలంలో ప్రకృతి వైపరీత్యాల వలన వరదలు సంభవించినపుడు వెంటనే సహాయ పునరావాస కార్యక్రమాలు నిర్వహించాలని రాజస్వ మండలాధికారిని వీణ అన్నారు. మంగళవారం పట్టణంలోని గురు రాఘవేంద్ర కాలనీలో జాతీయ విపత్తు ప్రతిస్పందన దళం బృందం వారిచే అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. గత సంవత్సరం అధిక వర్షాల వలన గురు రాఘవేంద్ర కాలనీ వాసులు ఇబ్బందులకు గురైన కారణంగా ఈ సంవత్సరం కాలనీలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, అవగాహన కార్యక్రమాలను స్థానిక ప్రజలకు వివరించారని తెలిపారు. వరదలు సంభవించినపుడు ఆయా ప్రజలను ముందస్తు చర్యలతో పాటు సురక్షిత ప్రాంతాలకు తరలించడం జరగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫైర్ అధికారి సుధాకర్, తహసీల్దార్ జనార్దన్, మున్సిపల్ కమీషనర్ రాజేందర్ రెడ్డి, మున్సిపల్, ఫైర్, ఇరిగేషన్ సిబ్బంది, కాలనీ వాసులు పాల్గొన్నారు.

---

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**- జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్**

**సూర్య లింగంపేట్**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేందర్ అన్నారు. మంగళవారం లింగంపేట్ మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్లు మంజూ రైన లబ్ధిదారుల ఇండ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ప్లాను ప్రకారంగా ఇండ్లను నిర్మించుకోవా లని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నరేష్, పంచాయతీ ఈవో శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కిరణ్, లక్ష్మీనారాయణ, మండల కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేషన్ కమిటీ మెంబర్ నరేష్, లింగంపేట్ టౌన్ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుప్పాల రాజు, భూమ్ సాయిలు, నవీద్ తదితరులు పాల్గొన్నారు.

---

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభించిన మండల ప్రత్యేక అధికారిని

**సూర్య నిజాంసాగర్**



మహమ్మద్ నగర్ మండలంలోని నర్వ గ్రామంలో మంగళవారం మహమ్మద్ నగర్ మండల ప్రత్యేక అధికారిని అరుణ ఇంది రమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. లబ్ధిదారులు అందరూ ఇండ్ల నిర్మాణ పనులను ప్రారంభించి ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను నాణ్యతగా చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గున్కుల్ సొసైటీ వైస్ చైర్మన్ గొట్టం నరసింహులు, ఇన్చార్జి కార్యదర్శి సాయి ప్రణీత్ రెడ్డి,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరిగిరి శివకుమార్, కారోబార్ ప్రభాకర్, ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు ఎర్రోళ్ల మురళి, గంగి చిన్న నారాయణ, గోరుగంటి రాములు,చాకలి దాకయ్య, గొల్ల గణేష్ లతోపాటు గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

---

## ఉచిత కంటి వైద్య శిబిరం

**సూర్య బాల్కొండ**



బాల్కొండ మండలం కిసాన్ నగర్ లోని లయన్స్ భవనంలో మంగళవారం బాల్కొండ లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. నిజామాబాద్ లైన్స్ కంటి ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ ప్రవళిక కంటి పరీక్షలు నిర్వహించి మోతి బిందువు ఉన్న వారిని గుర్తించి శస్త్ర చికిత్సల కోసం ఆర్మూర్ లైన్స్ ఆసుపత్రికి తరలించారు. ప్రతి మంగళ వారం కంటి శిబిరం నిర్వహిస్తున్నట్లు ఈ ప్రాంతవాసులు సద్వినియోగం చేసుకోవాలని లైన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ చాకులింగం కోరారు.

## ల్యాప్‌టాప్ అందజేసిన ఎస్.ఐ

**సూర్య రాజంపేట**




రాజంపేట మండలంలోని తలమడ్ల గ్రామానికి చెందిన యాదగిరి తన లాప్టాప్ ను 15 రోజుల క్రితం పోగొట్టుకోవడం జరిగింది. అనంతరం రాజంపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న చిరంజీవి చరణ్ కానిస్టేబుల్ లకు లాప్టాప్ దొరకడంతో దానిని మంగళవారం ఎస్సై పుష్పరాజ్ బాధితునికి అందజేస్తూ విధి నిర్వహణలో చక్కటి ప్రతిభా చూపించిన కానిస్టేబుల్ను అభినందించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ హెడ్ కానిస్టేబుల్ రమేష్, చిరంజీవి, చరణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## డ్రంకన్ డ్రైవ్ కేసులులో ఒకరికి జైలు

**సూర్య - మోపాల్**

నిజామాబాద్ నగరంలో మద్యం తాగి వాహనం నడిపి ఒకరికి జైలు శిక్షవిధిస్తూ న్యాయ స్థానం తీర్పు నిచ్చింది. ఐదో టౌన్ ఎసై గంగాధర్ తెలిపిన వివరాల ప్రకారం సోమవారం సాయంత్రం 5 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేస్తుండగా నాగారం ప్రాంతానికి చెందిన సాయిలు మద్యం తాగి వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించారు. కేసు నమోదు చేసి సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరు పర్చగా రెండు రోజుల జైలు శిక్ష విధిస్తూ జెడ్జి తీర్పునిచ్చారని ఎసై గంగాధర్ తెలిపారు.

## ఉపాధ్యాయులకు శిక్షణ శిబిరం ప్రారంభం

**సూర్య- బిక్కనూర్**



సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు మండల స్థాయి శిక్షణ శిబిరం మంగళవారం మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో మండల విద్యాధికారి రాజా గంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేనెల ప్రారంభం కానున్న నూతన విద్యా సంవత్సరంలో విద్యార్థులకు బోధించే విధానంపై ఐదు రోజులపాటు శిక్షణ నిర్వహించడం జరుగుతుందని, శిక్షణలో విద్యాబోధనతో పాటు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చదివించే విధంగా ఐడిబాట తదితర అంశాలను ఉపాధ్యాయులకు వివరించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి శ్రీనాథ్, మండలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, మండల విద్యా వనరుల కార్యాలయ సిబ్బంది సంపత్, పాపయ్య ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**సూర్య నిజాంసాగర్**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయా లని మండల ప్రత్యేక అధికారిని ప్రమీల అన్నారు. మంగళవారం మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో ఆమె సమావేశమయ్యారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరగా పనులను ప్రారంభించాలని ఇండ్ల నిర్మా ణం త్వరగా పూర్తయ్యేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గంగాధర్, గ్రామపంచాయతీ కార్యదర్శి తుకారం, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి , కళ్యాణ లక్ష్మి షాదిముభారక్ చెక్కులు పంపిణి చేసిన పోచారం

సూర్య -బాన్సువాడ



బాన్సువాడ పట్టణంలోని తన నివాసంలో రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి మంగళవారం బాన్సువాడ నియోజకవర్గం లోని లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి , కళ్యాణ లక్ష్మి షాదిముభారక్ చెక్కులను పంపిణీ చేశారు. బాన్సువాడ నియోజకవర్గం లో ముఖ్యమంత్రి సహాయనిధి 113 మంది లబ్ధిదారులకు 42,40,500/- రూపాయలు బాన్సువాడ మండలంలో మున్సిపాలిటీ పరిధిలో 6 గురికి 2,24,000/- రుపాయలు, గ్రామీణ ప్రాంతంలో 20 మంది లబ్ధిదారులకు 6,49, 500 రుపాయలు, బీర్కూర్ మండలంలో 11 మంది లబ్ధిదారులకు 4,00,000 రుపాయలు, నసురుల్లబాద్ మండలంలో 11 మంది లబ్ధిదారులకు 3,78,500 రుపాయలు, కోటగిరి మండలంలో 13 మంది లబ్ధిదారులకు 5,67,000 రుపాయలు, పొతంగల్ మండలంలో 21 మంది లబ్ధిదారులకు 8,25,000 రుపాయలు ,రుద్రూర్ మండలంలో 10 మంది లబ్ధిదారులకు 3,01, 000 రుపాయలు, వర్ని మండలంలో 08 మంది లబ్ధిదారులకు 3,00,000రుపాయలు, చందూర్ మండలంలో 3 మంది లబ్ధిదారులకు 1,54, 000 రుపాయలు, మోస్రా మండలంలో 9మంది లబ్ధిదారులకు 3,97,000రుపాయలు, ఇతరులు ఒకరికి 44,500 రుపాయలను, 77 మంది కళ్యాణ లక్ష్మి షాదిముభారక్ లబ్ధిదారులకు 77,08,880 రూపాయలు కోటగిరి మండలంలో 41 మంది లబ్ధిదారులకు 41,04,756 రుపాయలు, వర్ని మండలంలో 29 మంది లబ్ధిదారులకు 29,03,312 రుపాయలు, రుద్రూర్ మండలంలో 7 మంది లబ్ధిదారులకు 7,00, 812 రుపాయల చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాలరాజ్, మాజీ డిసిసిబి చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి, ప్రజాప్రతినిధులు , నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# నేడు పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి హాజరుకానున్న శాసనమండలి డిప్యూటీ చైర్మన్

సూర్య ,లింగంపేట్





లింగంపేట్ మండలంలోని పరుమళ్ళ గ్రామంలో నేడు పెద్దమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండ ప్రకాష్ ముదిరాజ్ హాజరు కానున్నారని ముదిరాజ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బట్టు విట్టల్ ముదిరాజ్,లింగంపేట్ ముదిరాజ్ మండల అధ్యక్షుడు దాసరి సాయికుమార్ లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆర్థికంగా వెనుకబడిన, సామాజకంగ అత్యధికంగా జనాభా ఉన్న జాతి ముదిరాజ్ అన్నారు.జాతి సంస్కృతి నిర్మాణంతో పాటు సాంప్రదాయాలను నిరంతరం కృషి చేస్తూ సమాజంలో జాతి ఉనికి ప్రతిబింబించేల ఉత్సవాలు పండుగలు చేసుకోవడం గర్వించదగ్గ విషయమని పేర్కొన్నారు.పరుమల్ల గ్రామంలో ప్రభుత్వ సహకారంతో కోటి రూపాయల వ్యయంతో నిర్మాణం పూర్తి చేసుకున్న పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణం చేసుకోవడం అభినందనీయ మన్నారు. ఇట్టి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ముదిరాజ్ రాష్ట్ర కార్పోరేషన్ చైర్మన్ బుర్ర జ్ఞానేశ్వర్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు డాక్టర్ చొప్పరి శంకర్ ముది రాజ్, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ షెట్కర్, ఎల్లారెడ్డి శాసన సభ్యులు మదన్మోహన్ రావ్,మెదక్ కాంటెస్ట్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్,టీజేఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నిజ్జన రమేష్ ముదిరాజ్ ,రాష్ట్ర ముదిరాజ్ ప్రభుత్వ ఉద్యోగులు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వెంకటేశం ముదిరాజ్,ఉద్యోగ సంఘాల నాయకులు వస్తున్నారని ఆయన తెలి పారు. జిల్లాలోని ఆయా మండలాల గ్రామ ముదిరాజ్ సంఘం నాయకులు,ముదిరాజ్ బంధువులు,గ్రామ కమిటీ అధ్యక్షులు,సభ్యులు మహిళలు,యువత అందరు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ తరగతులు ప్రారంభం

సూర్య నిజాంసాగర్



నిజాంసాగర్ మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో మంగళవారం ప్రభుత్వ ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిజాంసాగర్ మండల విద్యాశాఖ అధికారి తిరుపతి రెడ్డి, మహమ్మద్ నగర్ మండల విద్యాశాఖ అధికారి అమర్ సింగ్ లు ప్రారంభించారు.మండలంలలోని ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలల్లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులకు మంగళవారం నుండి ఈనెల 24 తేదీ వరకు శిక్షణా తరగతులు కొనసాగనున్నాయి. ఎంఈఓ తిరుపతి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల కనీస సామర్థ్యాలను సాధించడానికి, వివిధ బోధనా పద్ధతులను సమ్మిళితం చేస్తూ బోధన చేయడం వల్ల విద్యార్థులు పాఠాలను అవలీలగ అర్థం చేసుకుంటారన్నారు మహమ్మద్ నగర్ ఎంఈఓ అమర్ సింగ్ మాట్లాడుతూ ఉపాధ్యాయులలో వృత్యంతర శిక్షణ మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన బోధనా పద్ధతులను జోడించి సులభతరంగా విద్యార్థులకు అర్థమవ్వడానికి ఈ శిక్షణ ఉపయోగపడుతుందని చెప్పారు ఈ కార్యక్రమంలో అచ్చంపేట కాంప్లెక్స్ హెచ్ఎం వెంకట్ రాంరెడ్డి, జి హెచ్ ఎస్ నిజాంసాగర్ కాంప్లెక్స్ హెచ్ఎం వెంకటెషం, ఎమ్మార్పీలు,లాల్ సింగ్,జనార్ధన్, సురేందర్, అజయ్, బీంరావు ,సాయి ప్రసాద్, శివశంకర్, రమేష్ ,వీరెందర్,శ్రీనివాస్ రెడ్డి, సతీష్ రెడ్డి, గణేష్, పండరి సిఆర్పిలు, నర్సింలు,శంకర్, వెంకట్రాములు, ఎం ఆర్ సి సిబ్బంది రాజు, శిక్షణ కార్యక్రమంలో 82మంది ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

సూర్య నిజాంసాగర్-



మండలంలోని మాగి గ్రామంలో మంగళవారం సీఎంఆర్ఎఫ్ చెక్కును కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రపు వెంకటేశం, గుర్రపు శ్రీనివాస్ లు లబ్ధిదారుడికి అందజేశారు.ఈ కార్యక్రమంలో బాల్ సాయిలు, జగన్, గంగారాం లతోపాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సాలూరాలో ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణాలకు భూమిపూజ

సూర్య బోధన్



నిజామాబాద్ జిల్లా సాలూర మండలంలోని సాలూర గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు పథకం కింద నిర్మించనున్న ఇళ్లకు భూమి పూజ కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ప్రత్యేక అతిథిగా హాజరై భూమి పూజ చేపట్టారు. గ్రామస్థులతో మమేకమవుతూ పథకం ప్రయోజనాలపై వివరించారు. ఈ పథకం ద్వారా ఆర్థికంగా బలహీన వర్గాల వారికి సొంత గృహం కలగడం ద్వారా జీవన ప్రమాణం మెరుగుపడుతుందని ఆయన తెలిపారు. అధికారులతో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, గృహ లబ్ధిదారులు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇల్లు పథకం గ్రామీణ ప్రాంతాల్లో గౌరవం కలిగించడంలో ముఖ్యపాత్ర పోషిస్తోందని సబ్ కలెక్టర్ పేర్కొన్నారు. భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేసి లబ్ధిదారులకు పంపిణీ చేయాలని అధికారులను ఆదేశించారు.

## సమయపాలన పాటించాలి

### - విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు

. సూర్య -బాన్సువాడ.



ఉపాధ్యాయులశిక్షణకార్యక్రమంలో ఉపాధ్యాయులుతప్పనిసరిగా సమయపాలన పాటించాలని బాన్సువాడ మండల విద్యాశాఖ అధికారి నాగేశ్వరరావు సూచించారు. ఉపాధ్యాయుల ఐదు రోజుల వేసవిశిక్షణకార్యక్రమంమండలంలోని జడ్.పి.హెచ్.ఎస్ బోర్లం పాఠశాలలో మంగళవారం ఆయన ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూఐదురోజులవృత్యంతర శిక్షణ కోసం ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని, ఇక్కడ నేర్చుకున్న అంశాలను పాఠశాలలో ఇంప్లిమెంట్ చేసే విధంగా కృషి చేయాలన్నారు. కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వెంకటరమణ మాట్లాడుతూ శిక్షణలో భాగంగా నేర్చుకున్నఅంశాలనుతరగతిగదిలోఅన్వయించేవిధంగాచూసుకోవాలని, మీలోఉన్ననైపుణ్యాలనుమెరుగుపరచుకోవడానికిశిక్షణకార్యక్రమంఎంతగానోఉపయోగపడుతుందనిఅన్నారు.కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు వెంకటరమణ, ఎం ఆర్పిలు అయ్యల సంతోష్, సుధాకర్ గౌడ్, ప్రవీణ్ కుమార్, రవి కుమార్, వాజీద్ అలీ, పండరి, రాజశేఖర్ చౌదరి, అమృత్ వార్ శ్రీనివాస్ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీలో సునీల్ రాథోడ్కు చోటు..

సూర్య -బాన్సువాడ.



కామారెడ్డి జిల్లా స్థాయి ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీలో సునీల్ రాథోడ్కు చోటు లభించింది. బాన్సువాడ నియోజకవర్గం నసురుల్లాబాద్ మండలం సంగం గ్రామానికి చెందిన సునీల్ రాథోడ్ పలు సేవా కార్యక్రమాలతో గ్రామీణ ప్రాంత ప్రజలను చైతన్య పరుస్తున్నారు . జిల్లా స్థాయి కమిటీకి ఎన్నికైన సందర్భంగా ఆయనమాట్లాడుతూ 2016 నుంచి నేటి వరకు సేవా సంఘ్ ఫ్రెండ్ యూత్,నెహ్రూయువ కేంద్రం ద్వారా చేసిన సేవా కార్యక్రమాల ద్వారానే జిల్లా స్థాయి కమిటీలోస్థానం లభించడం ఆనందంగా ఉందన్నారు.ఈ కమిటీకి జిల్లాలో అమలు చేయబడిన గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ యొక్క అన్ని పథకాలపై పర్యవేక్షణఉంటుందన్నారు .ఈ పదవిలో మూడు సంవత్సరాలు కొనసాగుతానన్నారు.ఈ నెల 24 శనివారం రోజున ఉదయం11 గంటలకు IDOC మీటింగ్ హాల్లో తొలి మీటింగ్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సునీల్ రాథోడ్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా ఎంపిక కావడంతో, సంగం గ్రామస్తులతో పాటు బాన్సువాడ నియోజకవర్గ ప్రజలు హర్షం చేశారు.

## లేబర్ కోడ్ లను రద్దు చేయాలి..

సూర్య- నవీపేట్



కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్ లను రద్దు చేయాలి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు నాయక్ వాడి శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులతో కలిసి కేంద్ర ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిరసన తెలియజేశారు. దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె వాయిదా పడిన నేపథ్యంలో అధిష్టానం పిలుపుమేరకు నిరసనకార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. ఆయన మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం 29 చట్టాలు 14 సబ్ కోడ్ లను రద్దు చేసి 4 లేబర్ కోడ్లను తీసుకురావడం జరిగిందని. సంఘం పెట్టే హక్కు లేకుండా చేసి. 8 గంటల పనిని 12 గంటలకు పెంచి కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్నారని. యధావిధిగా లేబర్ చట్టాల్ని కొనసాగించాలని లేనియెడల భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ప్రభుత్వానికి హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు మేకల ఆంజనేయులు, గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ నాయకులు బద్దం పోశెట్టి, రాధా, మదనపల్లి గంగాధర్, దేవన్న, రైతు సంఘం నాయకులు దేవేందర్ సింగ్ తదితరులుపాల్గొన్నారు.

## ఉపాధ్యాయ శిక్షణ శిబిరాన్ని ప్రారంభించిన ఎంఈఓ

సూర్య రాజంపేట



రాజంపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో మంగళవారం ప్రారంభమైన ఐదు రోజుల ఉపాధ్యాయ శిక్షణ శిబిరాన్ని మండల విద్యాశాఖ అధికారి పూర్ణచందర్ ప్రారంభించారు. ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు మౌలిక భాషా, గణిత సామర్థ్యాల సాధనపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధే లక్ష్యమని, ఈ శిక్షణను విజయవంతం చేయాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. కార్యక్రమంలో మండల రిసోర్స్ పర్సన్స్ స్వామి, శ్రీధర్ గౌడ్.రాజేంధర్, నవీన్, రవిశంకర్, నిరూపరాణి,సుజాత,శ్రీకాంత,అంగం, సాయిరెడ్డి, సూర్యపాల్, రమేష్, అనిల్ భాగ్య. పాల్గోనడం జరిగింది.

## సెకండరీ గ్రేడ్ టీచర్లకు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమం

### - విద్యాధికారి రాజులు

సూర్య ఎల్లారెడ్డి



పోగ్రామ్ ఆన్ కెపాసిటీ బిల్డింగ్ ఫర్ ప్రైమరీ స్కూల్ టీచర్స్ కు స్థానిక కేజీబీవీ పాఠశాలలో ఐదు రోజులపాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని మండల విద్యాధికారి రాజులు మంగళవారం తెలిపారు , ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఎల్ రాజులు మండలంలో పనిచేస్తున్నటువంటి ఎస్జిటి టీచర్లకు ఈ శిక్షణ కార్యక్రమం యొక్క ప్రాముఖ్యతను వివరిస్తూ ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు సులభమైన పద్ధతిలో తెలుగు, ఆంగ్లం ,గణితం ,పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులపై పూర్తి అవగాహన తీసుకొని విద్యార్థులకు అర్థమయ్యేటట్టు విద్య బోధన చేయాలని శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులకు తెలియజేసారు, ఇ కార్యక్రమంలో కోర్స్ డైరెక్టర్ మండల విద్యాధికారి ఎల్ రాజులు తో పాటు రిసోర్స్ పర్సన్ లు దాసీరామ్ నాగరాజు జ్ఞానేశ్వర్ గోవర్ధన్, రేణుక ,నాగరాజు ,బాబురావు, శివకుమార్ , సీఆర్పీలు దత్తాత్రి ,మహేష్ ,పాల్గొన్నారు.